# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-12-2024** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పాల్గొంటారు.**
2. **రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ అమలులో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానానికి చేరిందని ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ వెల్లడించారు.**
3. **ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది.**
4. **ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు.**
5. **మానవ జీవితంలో నేల ఆవశ్యకతను తెలియజేస్తూ ఈ రోజు ప్రపంచ మృత్తికా దినోత్సవం నిర్వహిస్తున్నారు.**

==========================

మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ఈ సాయంత్రం ముంబైలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి ముంబై చేరుకోనున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ముంబై నుంచి విమానంలో నేరుగా విశాఖపట్నానికి చేరుకుంటారు. రాత్రికి విశాఖపట్నం చేరుకొనున్నారు. అక్కడ రేపు జరగనున్న డీప్ టెక్నాలజీ సమ్మిట్ 2024కు హాజరవుతారు. ఈ సదస్సు తర్వాత విశాఖపట్నం మెట్రో ప్రాంత అభివృద్ధి అథారిటీ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

--------------------------

రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్-ఆర్ జి ఎస్ ఏ పథకం అమలులో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానానికి చేరిందని ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ గత ఏడాది 25వ స్థానంలో ఉన్న రాష్ట్రం ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 4వ స్థానానికి చేరుకుందని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ డెవలప్ మెంట్, గిరిజన సంక్షేమానికి ఆర్‌జిఎస్ఏ కృషి చేస్తోందని పేర్కొన్నారు.

--------------------------

ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి పోలింగ్ ఈ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ కొనసాగనుంది. కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 11 మండలాల పరిధిలో ఈరోజు ఈ ఎన్నిక జరుగుతోంది. మొత్తం 113 మండలాల్లో 116 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మొత్తం 5 గురు అభ్యర్థులు ఉప ఎన్నికలో పోటీ పడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో జరుగుతున్న పోలింగ్ పై మా ఆకాశవాణి ప్రతినిధి కెవివి సత్యనారాయణ మరిన్ని వివరాలను అందజేస్తారు.

వాయిస్ ..27 సెకన్లు

---

ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని కాకినాడ జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సగిలి షణ్మోహన్ తెలిపారు. కాకినాడలోని కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. సాయంత్రం 4 గంటలులోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో తల్లిదండ్రుల భాగస్వామ్యంతో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల 94 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకేసారి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. బాపట్ల పురపాలక పాఠశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ హాజరవుతారని తెలుపుతూ..

..వాయిస్...30 సెకన్లు

---

విశాఖపట్టణంలో రేపటి నుంచి జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధికారి జి.మహేశ్వరరావు తెలిపారు.విశాఖపట్నంలో ఈనెల 12 వరకు జరిగే ఈ యువ సమ్మేళనంలో గిరిజనుల సంస్కృతి, ఆచారపు అలవాట్లు, భాష, విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలపై చర్చలు జరుగుతాయని అన్నారు. ఈ సమ్మేళనంలో ఛత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాల దాదాపు 200 మంది గిరిజన యువతీ యువకులు పాల్గొంటారని చెప్పారు.

---

ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ నెల 11 నుంచి విడతలవారీగా కార్యక్రమాలను చేపడతామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీకి చెందిన ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఆయన నిన్న సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఆరు నెలలలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఉచిత ఇసుక విధానం సమర్దవంతంగా అమలు కావడంలేదన్నారు. ప్రజలకు అండగా

నిలుస్తూ వారి తరఫున ఉద్యమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుడుతోందని జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

---------------------------

మానవ జీవితంలో నేల ఆవశ్యకతను తెలియజేస్తూ ఈ రోజు ప్రపంచ మృత్తికా దినోత్సవం నిర్వహిస్తున్నారు. భూ కాలుష్యం, పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకం, నేలను నానాటికీ బలహీనం చేస్తున్నాయి. ఇటువంటి అనారోగ్యకర వాతావరణాన్ని నివారించి భూమిని .... భూసారాన్ని పరిరక్షించే ఉద్దేశ్యంతో మృత్తికా దినోత్సవం నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ సాయిల్ సైన్సెస్ యూనియన్ –ఐయుఎస్ఎస్ పిలుపు మేరకు ప్రతి ఏటా డిసెంబర్ 5 వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ దినోత్సవం నిర్వహించాలన్న ప్రధాన ప్రతిపాదకులలో ఒకరైన థాయిలాండ్ రాజు కింగ్ భూమిబోల్ అదుల్యదేజ్ జయంతిని డిసెంబర్ 5 ను మృత్తికా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

---------------------------

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని అమలు చేస్తోందని విజయవాడ రైల్వే అదనపు డివిజనల్ మేనేజర్ ఎడ్విన్ తెలిపారు. విజయవాడలోని గుణదల రైల్వే స్టేషన్‌లో ఈరోజు ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ...25 సెకన్లు....

---------------------------

చరిత్రలో పల్నాటి యుద్దానికి ప్రత్యేక స్థానం ఉందని వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు తెలిపారు. పల్నాడు వీరారాధనోత్సవాల్లో భాగంగా కారంపూడి వీర్ల గుడి ఆవరణలో నిర్వహించిన కోడిపోరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ, పల్నాటి చరిత్ర చిహ్నాలను సంరక్షించాల్సిన అవసరముందని అన్నారు. 900 సంవత్సరాలుగా పల్నాటి వీరాచార ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి డి. శేషసాయి కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 27 సెకన్లు....

---------------------------

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక వారంతపు రైళ్లు నడపనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6, 13, 20, 27 తేదీలలో సికింద్రాబాద్–బ్రహ్మపూర్ రైలు ప్రతి శుక్రవారం రాత్రి సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం బ్రహ్మపూర్ చేరుకుంటుందని, తిరుగు ప్రయాణంలో ఈ రైలు ఈ నెల 7, 14, 21, 28 తేదీల్లో ప్రతి శనివారం సాయంత్రం బ్రహ్మపూర్‌లో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం సికింద్రాబాద్ చేరుకుంటుందని తెలిపారు. అలాగే సికింద్రాబాద్–విశాఖపట్నం రైలు ఈ నెల 8, 15, 22, 29 తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం విశాఖపట్నం చేరుకుంటుందని, ఈ రైలు తిరుగు ప్రయాణంలో ఈ నెల 9, 16, 23, 30 తేదీల్లో ప్రతి సోమవారం రాత్రి విశాఖపట్నంలో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం సికింద్రాబాద్ చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు.

=====================